ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం | 11 | జూలై | 2025 | పేజీలు: 5



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణకు ఫాగింగ్, బ్లీచింగ్, కాలువల శుభ్రత పనులు నిరంతరం చేపట్టాలి

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

4



## బాసర ఐఐటి దేశానికే గర్వకారణం

- విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు
- విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలి
- నైపుణ్యాభివృద్ధి ప్రధానంగా ఉండేలా విద్యా బోధన సాగాలి



కలెక్టర్ అభిలాష అభినవ్

4

## ప్రభుత్వ స్థలాలు, భూములను కాపాడాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 10( ప్రజాజ్యోతి ) :** ప్రతి ఒక్కరూ ప్రభుత్వ స్థలాల ను భూములను,కాపాడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. మావల మండలం, భట్టి సావర్గం గ్రామంలో సర్వే నెంబర్ 72/8 ను జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా గురువారం అగ్రాజా టౌన్ షిప్ రాజీవ్ స్వగృహ భూ సేకరణకు సంబంధించిన స్థలాన్ని సందర్శించి, క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేసి ఆర్డిఓ వినోద్ కుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే ఏడి రాజీవ్ గృ హ జనరల్ మేనేజర్ ఇతర సిబ్బందికి తగు సూచనలు చే శారు.ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయా భూముల పై ఎలాంటి అక్రమ ఆక్రమణ లూ జరుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధి కారులను ఆదేశించారు.




## నకిలీ పోలీసుల మూఠా గుట్టు రట్టు చేసిన పోలీసులు

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బెంగ ళూరు, చెన్నైలలో రూ.18 లక్ష ల మోసం
- మోసగించిన డబ్బులతో మేకల వ్యాపారం, నష్టాలు, మళ్ళీ మోసాలు
- ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్

5

## గోదావరిలో.. ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలి

- ట్రాక్టర్లపై ఆధారపడి జీవిస్తున్న వాళ్లకి ఉపాధి కల్పించాలి
- ప్రజలకు నాణ్యమైన ఇసుక అందించాలి
- సిపిఎం నాయకుల డిమాండ్

2



# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



**బోథ్, జూలై 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కని ఆమె అధికారిక నివాసం ప్రజా భవన్‌లో బోథ్ కాంగ్రెస్ శ్రేణులు గురువారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దన్నూరు బి వాగు పై నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. అలాగే బోథ్ రెవిన్యూ డివిజన్ గురించి నేటి కేబినెట్ నోట్ లో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,బోథ్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మాజీ సర్పంచ్ మెరుగు దాసు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గజానంద్ నాయక్



**నార్నూర్ , జూలై 10( ప్రజాజ్యోతి ) :** అంబేద్కర్ అసోసియేషన్ నార్నూర్ అధ్యక్షుడు ఝాడే శివ జన్మదినోత్సవం సందర్భంగా లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, కాంతారావు సుభాష్ రాథోడ్ సుల్తాన్ ఖాన్ ఫిరోజ్ ఖాన్, షేక్ సత్తార్, గుంజ చిన్నయ, రిక్కీ తదితరులున్నారు.

# నేటి సమాజంలో గురువుకి ప్రత్యేక స్థానం

## ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10 (ప్రజాజ్యోతి):** సమాజం లో గురువు కి ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ అన్నారు. గురు పూర్ణిమ సందర్భంగా ఆసిఫా బాద్, కుమరం భీమ్ జిల్లా కేం ద్రంలో కోదండ రామాలయం లో పండితులను, గురువులను శాలువాతో సన్మానించారు. గురువు ఒక గొప్ప స్థానం ఉందని, అందుకే గురు, బ్రహ్మ, గురు, విష్ణు, గురు దేవా మహేశ్వరా అని అన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం ధోని, కొట్టినాకు విజయం మల్లికార్జున్ చర్ల మురళి రు కుమార్ ఐలవేణి సంతోషం మేకర్ ది కోటేష్ విశాల్ తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలి

- ట్రాక్టర్లపై ఆధారపడి జీవిస్తున్న వాళ్లకి ఉపాధి కల్పించాలి
- ప్రజలకు నాణ్యమైన ఇసుక అందించాలి
- సిపిఎం నాయకుల డిమాండ్



**చెన్నూరు, జూలై 10( ప్రజాజ్యోతి ) :** గత 5 రోజులుగా ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్స్ కార్మికులు గోదావరిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలంటూ నిర్వహిస్తున్న సమ్మెకు సిపిఎం పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు. బతుకమ్మ వాగులో మాత్రమే నిర్వహిస్తున్న ఇసుక క్వారీలో ప్రస్తుతం మట్టి మరియు నల్లటి దుమ్ముతో ఉండడం మూలంగా ఇల్లు నిర్మాణంలో నాణ్యత లేదని ప్రజలు ఇసుకను తీసుకోవడం లేదని తద్వారా ట్రాక్టర్లను నడిపిస్తూ పొట్ట నింపుకుంటున్న ట్రాక్టర్ యజమానులకు, కూలీలకు పనికి తగ్గ ప్రతిఫలం అందడం లేదని దీనివల్ల బ్యాంకుల్లో అప్పులు తీసుకొని ట్రాక్టర్లు తెచ్చుకుని, స్వయం ఉపాధి పై ఆధారపడి జీవిస్తున్న టాక్టర్ యజమానులు, కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, ట్రాక్టర్ల పై సుమారు 400 కుటుంబాలు ఆధారపడి జీవిస్తుండగా ఈ ఉపాధి పోవడం మూలంగా వీరు రోడ్డున పడాల్సి వస్తుందని, గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపాధితో పాటు తక్కువ ధరకే నాణ్యమైన ఇసుక అందుతుందని, పట్టణ కేంద్రంలో అధికారులు ఏర్పాటు చేస్తున్న సాండ్ బజారు మూలంగా ప్రజలపై ఒక్కొక్క ట్రాక్టర్ కు వెయ్యి రూపాయల నుంచి రెండు వేల రూపాయలు అదనపు భారం పడుతుందని, ప్రజలపైన భారం పడకుండా టాక్టర్లపై ఆధారపడి జీవిస్తున్న వారి ఉపాధి పోకుండా చూడాల్సిన భాద్యత పాలకవర్గం, అధికారయంత్రాంగంపై ఉన్నదని, ఇప్పటికైనా ట్రాక్టర్ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కూలీలు చేస్తున్న న్యాయమైన సమ్మెను గౌరవించి చెన్నూరు గోదావరిలోని ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఏరియా కార్యదర్శి బోడెంకి చందు, ఏరియా కమిటీ సభ్యుడు కావిరి రవి, నాగజ్యోతి, బోండ్ల సరిత, సిడం సమ్మక్క, బోయరె రమాదేవి, టాక్టర్ యజమానులు, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# లోన్‌లు ఇప్పిస్తామంటూ మోసం చేసిన వ్యక్తి అరెస్టు


**ప్రజల వద్ద 25 వేల రూపాయ లు తీసు కొని రెండు లక్షల లోనూ ఇప్పిస్తామని మోసం**

**ఒకరి ఫిర్యాదుతో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**రూరల్ డెవలప్మెంట్ క్రెడిట్ కోపరేషన్ సొసైటీ పేరుతో మోసం**

**దీనితో బాధితులు ఎవరైనా ఉ న్న యెడల పోలీస్ యంత్రాం గాన్ని సంప్రదించాలి**

**ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్**






**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10( ప్రజాజ్యోతి ) :** రూరల్ డెవలప్మెంట్ క్రెడిట్ కో పరేటివ్ సొసైటీ అనే పేరుతో ప్రజల వద్ద 25 వేల రూపాయ లు తీసుకొని రూ 2 లక్షలు రు ణం ఇప్పిస్తామని మోసం చేసిన ఘటన ఒకటి ఆదిలాబాద్ లో చోటు చేసుకుంది. ఆదిలా బాద్ ఒక టవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని భుక్తాపూర్ ఏరియాలో గల రూరల్ డెవలప్మెంట్ క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ లో రమేష్ అనే వ్యక్తి నిందితు డు ప్రజలను మోసం చేసిన ఘ టనలో బాధితులు ఇచ్చిన ఫి ర్యాదు మేరకు ఆదిలాబాద్ ఒ కటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి నట్టు ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి.సునీల్ కుమార్ తెలి పారు. ప్రజలు ఎవరైనా ఇలాం టి మోసానికి గురైనట్లయితే నిర్భయంగా జిల్లా పోలీస్ యం త్రాంగాన్ని సంప్రదించాలని సూ చించారు.

# బాసరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 10( ప్రజాజ్యోతి):** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బాసర ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఆలయ అర్చకులు తీర్థప్ర సాదాలతో కలెక్టర్‌ను సత్కరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను సమీక్షిం చారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని నిర్వహిస్తూ చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు శుద్ధమైన తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పిం చాలన్నారు. క్యూలైన్లు, ఆలయ ప్రాంగ ణాన్ని పరిశీలించిన కలెక్టర్, రద్దీ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రత పెంచడం కోసం అవసరమైన చర్యలు తీసుకో వాలన్నారు. అత్యవసర వైద్య బృందాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దూర ప్రాం తాల నుంచి వచ్చే భక్తులకు బస సదుపా యాలు కల్పించాలని సూచించారు. గోదావరి స్నానఘట్టాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇంజినీరింగ్, పోలీసు అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ఎవ్వరూ వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భక్తులు బట్టలు మార్చుకునేందుకు తగిన గదులను ఏర్పాటు చేయాలని సూచించారు.



# ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో నిర్మల్ జిల్లాకు గుర్తింపు

## రాష్ట్రవ్యాప్తంగా మహిళా సాధికారికానికి ఆదర్శంగా నిలిచిన నిర్మల్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 10 ( ప్రజాజ్యోతి ) :** ఇందిరా మహిళా శక్తి సంబరాలు బుధవారం హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల సాధికారికంలో నిర్మల్ జిల్లా రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తోందని, బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ, వసూలు వంటి అంశాల్లో నిర్మల్ జిల్లా అగ్రగామిగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లా మహిళా సంఘాలు నిర్మల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల్ని నిర్మల్ జిల్లా మహిళలు సమర్ధవంతంగా వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, నిర్మల్ మహిళా సంఘాలు అన్ని రకాల రుణాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందుతున్నాయి. బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ, వసూలు లలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి. ఇప్పటికే ఎన్నో అవార్డులు కూడా సాధించాయని పేర్కొన్నారు. ఈ వేడుకలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, మహిళా సంఘాల బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# పశువులను ఇష్టారీతిగా రోడ్లపై వదిలేస్తున్న యజమానులపై కేసులు

- ప్రమాదాలకు, ట్రాఫిక్ కు అంత రాయం కలిగిస్తున్న పశువులు
- పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్, మావల పరిధిలో దాదా పు 50 పశు వులు గోశాలకు త రలింపు
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన పశువుల యజమానుల పై చట్టపరమైన చర్యలు
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి






**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10( ప్రజాజ్యోతి ) :** ఆదిలాబాద్ పట్టణంలో ప్రధాన రహదారులపై ప్రమాదాలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి స్తున్న పశువులను స్వాధీనం చేసుకొని గోశాలకు తరలిస్తున్న ట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఇష్టారీతిగా పశువులను రోడ్లపై వది లేస్తున్న యజమానులపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ యజమానుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలను వదిలే ఆస్కారం ఉన్నందున, యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడా నికి లేదని హెచ్చరించారు. ఇప్పటివరకు ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పరిధిలోని దాదాపు 50 పశువుల ను స్వాధీనం చేసుకొని వాటిలోని పశువులను గోశాలకు త రలించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదాలకు కారణమవుతున్న పశువుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోకుండా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. పశువులను నిర్లక్ష్యంగా వదిలిపెట్టడం వల్ల నడిచే పాదచారులకు సైతం ప్రమాదాలకు గురిచేస్తున్నాయని, ప్రమాదాలు అరిక ట్టేందుకు ట్రాఫిక్ నియంత్రణకై జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఆదేశాల మేర కు గురువారం ప ట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వ హించడం జరిగిందని, ఇది



నిరంతరం కొనసా గుతుం దని, నిర్లక్ష్యంగా పశువులను వదిలేసి న యజమా నులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మంత్రి సీతక్కపై నోరుపారేసు కుంటే ఖబడ్దార్

### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క
### ప్రజాసేవా భవన్ లో మీడియా సమావేశం
### బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఫైర్



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 10 (ప్రజాజ్యోతి):** ఆదివాసీ బిడ్డ తెలంగాణ రా ష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్కను విమర్శించే స్థాయి,పరిపక్వత మాజీ ఎంపీ మాలోతు కవిత, తుల ఉమకు లేదని టీపీసీసీ ఉపాధ్యక్షురా లు ఆత్రం సుగుణక్క అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజాసేవ భవన్ లో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆమె మాట్లాడారు. కేటీఆర్ మెప్పు కోసమే ఉమ, కవిత అనవసర ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సాటి ఆడబిడ్డ అని కూడా చూ డకుండ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నారని మండిప డ్డారు. బీఆర్ఎస్ పాలనలో ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని వాటిపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కేవలం సీతక్క మీద పనిగట్టు కొని మాట్లాడుతున్నారని మం డిపడ్డారు. బీఆర్ఎస్ నాయ కుల వేధింపులకు అనేక మంది బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సూసైడ్ లేఖలు, సెల్ఫీ లు తీసుకొని ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు.సిరిసిల్లలో లారీలతో తొక్కించిన చరిత్ర మీదని విమర్శలు గుప్పించారు. సీతక్క అనునిత్యం ప్రజలు, గిరిజనుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని తెలిపారు. జీఓ 49 టైగర్ కారిడార్ కు సంబంధించి ప్రభుత్వ స్థాయిలో సీతక్క మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో జీఓ నెంబర్ 3ని రద్దు చేస్తే వారిద్దరూ ఎందుకు మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి సీతక్కపై అవాకులు, చెవాకులు పేలుతూ నోరు పారేసుకుంటే ఖబద్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్, గిమ్మ సంతోష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు మునిగిల నర్సింగ్, సంతోష్, శ్రీలేఖ,రఫీక్ ,అశోక్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేరరహిత సమాజ స్థాపనే లక్ష్యం

### ఏసిపి ఎన్. రవికుమార్



**మందమర్రి, జూలై 10 (ప్రజాజ్యోతి) :** నేరరహిత, భయరహిత సమాజాన్ని నిర్మించడంలో భాగంగా గురువారం ఏసిపి రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ సహా పోలీస్ సిబ్బంది స్థానిక విద్యానగర్, చెంచు కాలనీలలోని పాత నేరస్తులు, రౌడీషీటర్లు, విద్రోహక కార్యకలాపాలకు పాల్పడిన నేర చరిత్ర కలిగిన వ్యక్తుల ఇళ్లపై ఆకస్మిక దాడులు, తనిఖీలు నిర్వహించారు. బస్తీలలో ఏసిపి కాలినడకన తిరుగుతూ ప్రతి షీటర్ ఇంటికి వ్యక్తిగతంగా వెళ్లి జీవనశైలి కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ హెచ్చరికలను పెడచెవిన పెట్టి, మళ్లీ నేర ప్రవృత్తిని పునరావృతం చేస్తే, పీడీ యాక్ట్ నమోదు చేయడానికి కూడా వెనుకాడబోము అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ గతంలో నేరాలు చేసి, పదేపదే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై నిరంతరం పోలీస్ నిఘా కొనసాగుతుందనీ అన్నారు. పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం అని యువతను తప్పుదోవ పట్టించే గంజాయి అమ్మకం, రవాణా, వినియోగం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించడమే పోలీస్ లక్ష్యం అన్నారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకాన్ని ప్రోత్సహించినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. అనంతరం పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ కేంద్రంగా నాకాబందీ నిర్వహించారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. కార్లకు అమర్చిన బ్లాక్ ఫిల్మ్‌లను తొలగించి, యజమానులకు జరిమానాలు విధించారు. ఇలాంటి వాహనాలను నేరస్తులు తమ కార్యకలాపాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ఈ తనిఖీలు చేపట్టినట్టు సిఐ తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై రాజశేఖర్, కాసిపేట ఎస్సై ప్రవీణ్, దేవపూర్ ఎస్సై ఆంజనేయులు, మందమర్రి అదనపు ఎస్సై శ్రీనివాస్, సర్కిల్ పరిధిలోనీ పోలీస్ సిబ్బంది, బెల్లంపల్లి నుండి ప్రత్యేక బలగాలు పాల్గొన్నాయి.

# రోడ్ ఇలా...

## ఇబ్బంది పడుతున్న ప్రజలు





**నార్నూర్, జూలై 10( ప్రజాజ్యోతి ) :** నార్నూర్ మండలం మల్లెపూర్ నుంచి ఉమ్రి లోకారి వరకు రహదారి గుంతమయంగా మారింది. ఆరు కిలోమీటర్ల వరకు రోడ్డు అధ్వానంగా మారడం వల్ల వాహనదారులతోపాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తెలంగాణలో రోడ్డు లేక గ్రామస్తులు చాలా బాధపడుతున్నారు. వర్షాకాలంలో రోడ్లు మరింత అధ్వాన్నంగా తయారవుతున్నాయి. వైద్య సహాయం అందక, పిల్లలు బడులకు వెళ్ళలేక, నిత్యవసర వస్తువులు పొందలేక గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుకుంటున్నారు.


## ఆత్రం సుగుణక్కను సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10( ప్రజాజ్యోతి ) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలిగా నియ మితులై తొలిసారిగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆత్రం సుగుణక్కని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గురువారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కేం ద్రానికి వచ్చిన సుగుణక్కను మావల బైపాస్ వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం తెలిపారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి నివాసంలో జిల్లాలో రాజకీయాలు, సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ తన పై ఎంతో న మ్మకంతో అధిష్టానం పెద్దలు టిపిసిసి ఉపాధ్యక్షు రాలిగా, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి బాధ్యతలను అప్పగించిందని, ఈ పదవులను బాధ్యతతో నిర్వర్తిస్తానని తెలిపారు. ఈనెల 11న రాజ్యసభ సభ్యులు, ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రె స్ పార్టీ ఇంచార్జ్ అనిల్ కుమా ర్ యాదవ్, నల్గొండ పార్లమెం ట్ సభ్యులు, ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇంచార్జ్ కుందూరు రఘువీర్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్నారని, వారి పర్యటనను విజయవంతం చే యాలని కోరారు. మధ్యాహ్నం రెండు గంటలకు రత్న గార్డెన్‌లో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఉంటుందని ఈ స మావేశానికి జిల్లా నలు మూలల నుంచి కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తలు, నాయ కుల సమన్వయానికి, పార్టీ బలోపేతానికి ఇది ఓ కీలక సంద ర్భం అని పేర్కొన్నారు. ఈ సం దర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ ఆదిలాబాద్ జిల్లా నుండి ఇక్కడి సమస్యలు తెలిసిన నాయకురాలిగా ఉన్న సుగుణ క్కకు పార్టీ కీలక బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోష కరమైన విషయమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సామ రూపేష్ రెడ్డి, సీనియర్ నాయ కులు నలిమెల నవీన్ రెడ్డి,మా జీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి , కో ఆప్షన్ మెంబర్ రహీం ఖాన్, రేండ్ల రాజన్న, అంబడి అక్షయ్, సునీల్ జాదవ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ రామారావు మహారాజ్ 90వ జన్మదిన వేడుకలు

**జైనూర్, జులై 10 (ప్రజా జ్యోతి)** అఖండ బాల బ్రహ్మచారి జగద్గురు శ్రీ సంత్ రామారావు మహారాజ్ 90వ జన్మదిన వేడుకలను గురువారం మండలంలోని కిషన్ నాయక్ తండ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మందిరంలో పూజలు నిర్వహించారు. బంజారా ఆరాధ్య దైవం మహారాజ్ శ్రీ సంత్ తపస్వీ రామారావు మహారాజ్ డాక్టర్ శ్రీశ్రీశ్రీ సద్గురు రామారావు మహారాజ్ 90 జయంతి గురువారం సందర్భంగా భారతదేశంలో 12 కోట్ల జనాభా బంజారా లంబాడీ ప్రతి తండాలోని జగదాంబ దేవి మరియు సేవాలాల్ మహారాజ్ లో మందిరాల వద్ద ప్రతి ఇంటి మందర రామారావు మహారాజ్ మ బోగ్ బండార్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మందిరం పూజారి హరి పవార్ మహదు నాయక్,ఆడే నాందేవ్, కారోబారీ రాథోడ్ మోహన్ డావ్,రాథోడ్ బిల్లు పటేల్ రాథోడ్ తిరుపతి మాన్కరి జాదవ్ కానీరామ్ గేరియా మాజీ సర్పంచ్ దేవిదాస్, పరశురాం,రాథోడ్ రావుజి, జాదవ్ రామ్, దస్సు రతన విష్ణు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బాసర ఐఐఐటి దేశానికే గర్వకారణం

**విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు**

**విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలి**

**నైపుణ్యాభివృద్ధి ప్రధానంగా ఉండేలా విద్యా బోధన సాగాలి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 10( ప్రజాజ్యోతి ) :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం బాసర ఆర్జీయుకేటి (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జీ టెక్నాలజీస్) ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఛాంబర్‌లో అధికారులు, బోధన సిబ్బందితో సమావేశమై, విద్యార్థులకు అందిస్తున్న బోధన, వసతులపై సమీక్ష నిర్వహించారు. ప్రవేశాల ప్రక్రియ, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రవేశాల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బోధనేతర సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, బాసర ఐఐఐటి దేశానికే గర్వకారమని, విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బోధన, భోదనేతర అంశాల్లో సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వర్క్‌షాపుల స్థితి, అకడమిక్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, నైపుణ్యాభివృద్ధి ప్రధానంగా ఉండేలా విద్యా బోధన సాగాలన్నారు. గేట్, సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ సహాయంతో కోచింగ్ అందిస్తున్నట్టు చెప్పారు. ఆగస్టు లో భోజనశాలకు కొత్త గుత్తేదారు నియమిస్తామని, భోజనశాల విస్తరణతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలు, తరగతి గదులు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ. 3.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' పనులను పరిశీలించి, విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా మంచి తినుబండారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్‌డి మురళి దర్శన్, ఇన్‌చార్జి డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపిడిఓ, విద్యార్థులు, పాల్గొన్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థాన వసతిగృహాన్ని కలెక్టర్ పరిశీలించి, మరమ్మత్తుల నిర్మాణ వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఆలయ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఇన్‌చార్జి డిఆర్‌డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీవో అశోక్, పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల సాధన

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**వాంకిడి,జులై 10( ప్రజా జ్యోతి):** సామర్థ్యాలను సాధించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండలం బెండర గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలను చేపడుతుందని, ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వెనుకబడిన విద్యార్థులలో అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. ప్రత్యక్షంగా కంప్యూటర్ సహాయంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ బోధన పద్ధతిపై ప్రదర్శన ద్వారా వివరించారు. విద్యా బోధన విధానం, గణితం సాధన, భాషను తెలుసుకోవడం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తరగతి నిర్వహణపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, మండల విద్యాధికారి శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి





### వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణకు ఫాగింగ్, బ్లీచింగ్, కాలువల శుభ్రత పనులు నిరంతరం చేపట్టాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 10( ప్రజాజ్యోతి ) :** గురువారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సీజనల్ వ్యాధుల నివారణ, వనమహోత్సవం తదితర అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం జరగకూడదని, మండలాల వారీగా మార్కింగ్, గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. అర్హులైన వారు నిర్మాణం చేయని పక్షంలో ధృవీకరణ తీసుకుని వారి పేర్లు తొలగించాలన్నారు. అవసరమైన వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణకు ఫాగింగ్, బ్లీచింగ్, కాలువల శుభ్రత పనులు నిరంతరం చేపట్టాలని తెలిపారు. ఫీవర్ సర్వేలు, ఔషధాల సరఫరా, రోగనిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. గతంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు వచ్చిన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వారం 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని, మహిళా సంఘాల సభ్యులకు రక్త పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ఇప్పటికే నాటిన మొక్కల పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రత్నకళ్యాణి, జడ్పీ సీఈఓ గోవింద్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, పాల్గొన్నారు.

# బాలలు బడులకు వెళ్లే విధం గా ప్రోత్సహించాలి



**బాలల బాల్యం కార్మికులుగా కర్షకులుగా ఉండరాదు**

**ఆపరేషన్ ముస్కాన్‌లో పది రోజుల వ్యవధిలో 37 బాలల సంరక్షణ**

**జిల్లా వ్యాప్తంగా 10 కేసుల నమోదు**

**అన్ని శాఖల సమన్వయంతో సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దామని పి లుపు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 10( ప్రజాజ్యోతి ) :** రాష్ట్రవ్యాప్తంగా జూలై 1నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన సందర్భంగా పది రోజుల వ్యవధిలో ఆదిలాబాద్ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ దిగ్వి జయంగా కొనసాగుతుందని, అన్ని శాఖల సమిష్టి కృషితో బాల కార్మిక వ్యవస్థను సమూ లంగా నిర్మూలిద్దామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా గురువారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన వివిధ శాఖల సమన్వయంతో సమావేశంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలో ముఖ్యంగా హోటా ల్లు, ఇటుక బట్టీల, నిర్మాణ పనుల వద్ద, వ్యాపార సము దాయాలలో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమా నులపై తగు చర్యలు తీసుకో వాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని, కార్మికులు గా,కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటివరకు జి ల్లాలో 37 మంది బాలలను ర క్షించి తల్లిదండ్రులకు, సంరక్షణ స్థలాలకు చేర్చడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 10 కేసులను నమోదు చేసినట్లు, బాల కార్మికులను పనిలో ఉం చుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకో బడతాయని హె చ్చరించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అన్నిశాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాలకార్మికుల ను గుర్తించి తగు చర్యలు తీసు కోవాలని సూచించారు. అదేవి ధంగా ముఖ్యంగా ఆదివాసి ప్రజలు పిల్లలు బాల కార్మికులు గా ఉన్నట్లయితే వారి తల్లి దం డ్రులకు సరైన కౌన్సిలింగ్ అం దించి బడులకు వెళ్లేలా ప్రోత్స హించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిసి ఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్లు గుణవంతురావ్, ప ద్మ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు రాజలింగు, వినోద్ కుమార్, డి సిపిఒ రాజేంద్రప్రసాద్, చైల్డ్ లే బర్ ఆఫీస్ అధికారులు , ష్యూ ర్ ఎన్జీవో సభ్యులు వినోద్, షీ టీం సభ్యులు, ఎన్జీవోసభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



# మౌలిక సదుపాయాల అభివృ ద్ధికి నిధుల వినియోగంపై దృష్టి సారించాలి

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 10( ప్రజాజ్యోతి ) :** మున్సిపల్ పరిధిలోని పట్టణా ల్లో మౌలిక సదుపాయాల అభి వృద్ధి కీలక మని, నిధుల విని యోగం పై ప్రత్యేక దృష్టి పెట్టా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. తెలంగాణ అ ర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్ క్చర్ డెవలప్ మెంట్ కార్పొరేష న్ (టియుఎఫ్ ఐడిసి) పనుల పురోగతిపై గురువారం అదిలా బాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తన ఛాంబర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మున్సిపల్ పర ధిలోని పట్టణాల్లో మౌలిక సదు పాయాల అభివృద్ధి కీలకమని, నిధుల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి వార్డులో జరుగుతున్న అ భివృద్ధి పనుల పురోగతిని అ ధికారులతో సమగ్రంగా సమీ క్షించారు. ఈ సమావేశంలో రెండు ప్యాకేజీలకు సంబంధిం చి మొదటి ప్యాకేజీకిరూ.5.40 కోట్లు, రెండవ ప్యాకేజీకి రూ.5. 10 కోట్లు నిధులతో బిటి రోడ్లు, సీసీ రోడ్లు, డ్రెయినేజీ , విద్యు త్ , తదితర పనులకు సంబం ధించి. ఈ పనులను వచ్చే ఆగ స్టు నెలాఖరులోగా పూర్తి చే యాలని సంబంధిత అధికారు లకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పీర్ రాజు, నరసింహ రెడ్డి,డి ఈలు, ఈఈ లు ఇతర అధికారులు పాల్గొ న్నారు.

# నకిలీ పోలీసుల ముఠా

# గుట్టు రట్టు చేసిన పోలీసులు




**పోలీసుల మంటూ బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న ముఠా అరెస్ట్, రిమాండ్**

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బెంగ ళూరు, చెన్నైలలో రూ.18 లక్ష ల మోసం**

**ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులలో ఐదుగురిపై కేసు, నలుగురి అరెస్టు, రిమాండ్**

**మోసగించిన డబ్బులతో మేకల వ్యాపారం, నష్టాలు, మళ్ళీ మోసాలు**

**నిందితుల వద్ద నుండి ఒక బె లానో కారు, ఒక బుల్లెట్ బైక్, ఆటో, బంగారం, వెండి స్వాధీ నం**

**ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 10( ప్రజాజ్యోతి ) :** పోలీసులమంటూ పలువురు వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఓ మూఠా ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపా రు. గురువారం సాయంత్రం స్థా నిక ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పోలీసులు, దొంగ బంగారం కొ న్నారు అంటూ ఓ బంగారు దు కాణయజమానులతో మోసం చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. ఇ చ్చోడ పోలీస్ స్టేషన్ క్రైమ్ నం బర్ 215/2025, సెక్షన్ 318 (4), 308(2), 317 బిఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టారు.

**మొదటి కేసు...** 2025 జూన్ 27న ఇచ్చోడ ఎస్ఐ వి. పురుషోత్తం కి కొం డొజు నరసింహ చారి (రంగా రెడ్డి నివాసి) అనే వ్యక్తి ఫోన్ చే సి,తన సోదరుడు చేపురి సతీ ష్ కుమార్‌కు 6301395160 నంబర్ నుండి కాల్ వచ్చింద ని, అవతలి వ్యక్తి తాను ఇచ్చో డ పీఎస్ ఎస్ ఐ నర్సిరెడ్డిని అని పరిచయం చేసుకుని, నాలుగు సంవత్స రాల క్రితం 11 గ్రాముల దొంగ బంగారం కొన్నార ని, కేసు కాకుండా ఉండాలంటే ఫోన్‌పే/గూగుల్ పే ద్వారా డ బ్బులు పంపాలని చెప్పారని ఫిర్యాదు చేశారు. అను మానం వచ్చి, ఎస్ఐ ఇచ్చోడ అధికా రిక నంబర్‌కు ఫోన్ చేయగా, అది నకిలీ పోలీసు అని తెలి సింది. వెంటనే ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 208/ 2025, సెక్షన్ 308(2) బిఎన్ ఎస్ కింద కేసు నమోదు చేశా రు.

**రెండవ కేసు...** దర్యాప్తు కొనసాగుతుండగా, 2025 జూలై 4న రుద్రంగి కిరణ్ కుమార్ (హైదరాబాద్ నివాసి) అనే వ్యక్తి ఇచ్చోడ ఎస్ఐకి ఫోన్ చేసి, బాధితునికి 9866193420 నంబర్ నుండి కాల్‌చేసి ఎస్ఐ నర్సిరెడ్డి, ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నుండి మాట్లాడుతు న్నానని బుకాయించి, దొంగ బంగారం కొన్నారని బెది రించి డబ్బులు పంపమని కోరగా, గూగుల్ పే ద్వారా రూ.150 పంపినట్లు తెలిపారు. తర్వాత అనుమానం వచ్చి ఎస్ఐ ఇచ్చోడకు తెలియజేయగా, అ ది కూడా నకిలీ పోలీసు అని తెలిసింది. రెండవ కేసు వెంట నే ఇచోడ పోలీస్ స్టేషన్ లో క్రై మ్ నంబర్ 215/2025, సెక్షన్ 318(4), 308(2), 317 బిఎన్ ఎస్ కింద కేసు నమోదు చేశా రు. కేసుల దర్యాప్తు ప్రక్రియలో భాగంగా, సాంకేతిక ఆధా రాల ద్వారా నలుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసు కున్నారు. పశువుల వ్యాపారి అయిన నిడమనూరు మాన్యం చల్క , నల్గొండ జిల్లా కు చెంది న షేక్ ఇర్ఫాన్, చింతలచెరువు ప్రశాంత్ లారీ క్లీనర్, బదనపూరి అజయ్ మోటార్ మెకానిక్, బొ ప్పం సుధాకర్ సెల్ పాయింట్ అరెస్టు చేయగా మరో నిందితు డు వోట్కూరి నరేష్ పెట్రోల్ బంకు ఉద్యోగి పరారీలో ఉన్నాడని చెప్పారు. నిందితుల విచారణలో షేక్ ఇర్ఫాన్ తన నేరాన్ని అంగీకరించాడని, తా ను జల్సాలకు అలవాటు పడి గత కొన్ని సంవత్సరాలుగా గూ గుల్ ద్వారా నగల షాపుల వి వరాలు తెలుసుకుని వారికి కా ల్ చేసి, తాను ఎస్ఐ ని అని, రెండు సంవత్సరాల క్రితం ఒక జంట వద్ద నుండి 11 గ్రాముల దొంగ బంగారం కొన్నారని, మీ పై కేసు నమోదు అవుతుందని బెదిరించి డబ్బులు వసూలు చేసాడని తెలిపారు. ఈ నేరం పై గతంలో 2023లో నల్గొండ-2 టౌన్ లో క్రైమ్ నంబర్123/ 2023, సెక్షన్ 419, 384 ఐపీసీ కింద, 2025లో హుజూర్‌నగర్ పీఎస్‌లో క్రైమ్ నంబర్ 50/ 2025, సెక్షన్ 318(4), 308(2) బిఎన్ ఎస్ కింద కేసులు నమో దైనట్లు వెల్లడించారు. గత మార్చిలో జైలు నుండి విడు దలయ్యాక తిరిగి జల్సాలకు అలవాటు పడి, గత మూడు నెలల్లో హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, బెంగ ళూరు, చెన్నై నగరాల్లో ని ఆభరణాల షాపుల యజ మానులకు ఫోన్ చేసి దాదాపు రూ.18 లక్షలు వసూలు చేసి జల్సాలకు వాడుకున్నాడని తెలిపారు. ఈ డబ్బులతో ఒక బె లానో వాహనం, కొనుగోలు చే సిన బుల్లెట్ మోటార్ సైకిల్ (నం. టిఎస్ 11యు2405), బ జాజ్ మాక్సిమా ఆటోరిక్షా, 1. 36 గ్రాముల బంగా రం, 14 తు లాల వెండి కాలిపట్టీలను తన భార్యకు ఇచ్చినట్లు తెలపగా, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న ట్లు తెలిపారు. చింతలచెరువు ప్రశాంత్ తన లారీ క్లీనర్ పని చేస్తూ, గూగుల్ మ్యాప్స్ పై అ వగాహన ఉండటంతో షేక్ ఇ ర్ఫాన్‌తో కలిసి జ్యువెలరీ షాపుల వివరాలను తన ఫోన్‌లో చూసి, యజమానుల నంబర్ లు తీసుకుని వారికి పోలీసు లు అని ఫోన్ చేసి బెదిరించి, ఇర్ఫాన్ డబ్బులు వసూలు చే యగా తనకు కొంత డబ్బు ఇ చ్చేవాడని ఒప్పు కున్నాడు. బదనపూరి అజయ్, వారిద్ద రితో స్నేహం చేసి వారి నేరాల కు సహకరించాడు. బొప్పం సుధాకర్ తన మొబైల్ షాపు లో ఈ డబ్బులను తన అకౌం ట్‌లో జమ చేయిం చుకుని, ఆ డబ్బులను షేక్ ఇర్ఫాన్ కు ఇ చ్చాడు. వోట్కూరి నరేష్ పెట్రో ల్ బంకు లో పని చేస్తూ, ఇర్ఫా న్ తన (నరేష్) ఖాతాలోకి డ బ్బులు పంపించగా, వాటికి క మీషన్ తీసుకుని ఇర్ఫాన్ కు ఇచ్చాడు. ఈ డబ్బులు దొంగ డబ్బులని తెలిసీ కూడా ఇర్ఫా న్ కు సహకరించాడు. ఈ నిం దితులను న్యాయమూర్తి రి మాండ్‌కు పంపినట్లు తెలిపా రు. ప్రజలు ఇలాంటి సైబర్ నే రాల పట్ల అప్రమత్తంగా ఉండా లని, అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు స మాచారం ఇవ్వాలని ఆదిలా బాద్ జిల్లా పోలీసులు కోరుతు న్నారు. ఈ కార్యక్రమంలో ఉ ట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐ పీఎస్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్ఐ వి పురుషోత్తం సి బ్బంది పాల్గొన్నా రు.



